

# తెలంగాణలో మౌలికమైన మార్పు రావాలి




మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 19 | ఆగష్టు | 2023 | పేజీలు : 6


**- అబద్దాలు,అవినీతి కి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం**

**- ఎన్నికల కోసమే తెర మీదికి కొత్త పథకాలు**

**- కాంగ్రెస్ , బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే**

**- వ్యాపారాల కోసమే బీఆర్ఎస్ తో కమ్యూనిస్టుల పొత్తు**

**- 27న జిల్లాకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాక**

**- విలేకరుల సమావేశంలో తెలంగాణ భాజపా అధ్యక్షుడు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**ఖమ్మం, ఆగష్టు 18(మనం బ్యూరో) :** ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని తెలంగాణ భాజపా అధ్యక్షుడు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ , బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే అని,రెండు పార్టీలు కలసేది ఖాయమని కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి పర్యటించారు. ఈనెల 27న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఖమ్మం రానున్ననేపథ్యంలో కిషన్ రెడ్డి శుక్రవారం ఖమ్మం లో పర్యటించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కల్వకుంట్ల కుటుంబం పై విరుచుకుపడ్డారు .తెలంగాణ లోకేసీఆర్ కుటుంబ పాలన పోవాలని,ఈ తెలంగాణకు పట్టిన పీడ విరగడకావాలని యావత్ తెలంగాణ సమాజం కోరుకుంటోందన్నారు . రైతు రుణమాఫీ ఎన్నికల ముందు కేసీఆర్‌కు జ్ఞాపకం వచ్చిందని ఎద్దేవా చేశారు.తెలంగాణలో అన్నివర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు . డబుల్ బెడ్ రూంల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు . తెలంగాణలో పేదలకు ఇండ్లు రావాలంటే కేసీఆర్ పాలన పోవాలన్నారు . వెన్ను పోట్లు మోసాలు అవినీతి అక్రమాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం అంటూ ఆయన విరుచుకుపడ్డారు . ఖమ్మం జిల్లాకు అనేక హామీలు ఇచ్చారని కిషన్ రెడ్డి అన్నారు . బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పి ఎన్నికలకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. మేమే పెడతామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు కదా అని విమర్శించారు . మీరు పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదు. మీ కుటుంబం కోసం మాత్రమే అని అన్నారు . ఇప్పటివరకు రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన రైతులకు పది 2లో..

# గృహలక్ష్మి దరఖాస్తులు విచారణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

**- జిల్లాలో 86,773 దరఖాస్తులు**

**- గురువారం వరకు 51 వేల దరఖాస్తులు విచారణ**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 18 (మనం ప్రతినిధి) :** గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం గృహలక్ష్మి దరఖాస్తులు విచారణ ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలాల్లో ఈ పథకానికి 86,773 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 17వ తేదీ గురువారం వరకు 51 వేల దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి అయినట్లు చెప్పారు. విచారణలో అర్హుల, అనర్హుల జాబితా జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. విచారణ పూర్తి అయిన దరఖాస్తులు ప్రత్యేక టీములు ర్యాన్ డం తనిఖీ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మండలాలలో వచ్చిన దరఖాస్తుల విచారణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్నపు రెడ్డిపల్లి మండలంలో విచారణ ప్రక్రియను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. పథక అమలులో అర్హుల జాబితా ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని చెప్పారు. వచ్చిన దరఖాస్తుల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ జరగాలని చెప్పారు. అర్హుల జాబితాను నిర్ణీత ప్రొఫార్మాలో నింపిన తదుపరి ఆన్లైన్ చేయాలని చెప్పారు. ప్రతి రోజు విచారణలో గుర్తించిన అర్హుల, అనర్హుల జాబితా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. విచారణ నివేదికలు ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు ధృవీకరణతో అందచేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవెన్యూ, పంచాయతి రాజ్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

**హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీపై సమీక్ష**

**వీసిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**





**ఖమ్మం, ఆగష్టు 18(మనం బ్యూరో) :** అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతివారం జిల్లాలో గొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారులకు పంపిణీ, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలు పకడ్బందీగా చేస్తామని కలెక్టర్ తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదులు చేస్తామని ఆయన అన్నారు. మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసి సహాయం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు 32 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ చేసినట్లు, మిగిలిన వారి ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటి స్క్రూటినీ పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాలు పంపిణీ త్వరగా పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్దేశిత సమయంలో పూర్తి చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితా తయారుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1108 సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ చేసినట్లు, మిగులు పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద పెండింగ్ రుసుము వసూలు ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నట్లు, రెండవ దశ జీఓ 59 కింద దరఖాస్తుల ధృవీకరణ పై శ్రద్ధ వహించి వారం రోజులలో ధృవీకరణ పూర్తి చేయనున్నట్లు అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ అప్పారావు, జిల్లా పశు సంవర్థక అధికారి వేణు మనోహర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ. మహమూది, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ గొప్పకళ : ఎస్ఐ జగదీష్



**తొర్రూరు, ఆగస్టు 18( మనం న్యూస్):** ఫోటోగ్రఫీ గొప్ప కళ అని, ఒక్క ఛాయాచిత్రం వేల భావాలకు నిదర్శనమని ఎస్సై జగదీష్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో తొర్రూరు మండల ఫోటో , వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సాధు సుమన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరకొండ కృష్ణ ప్రసాద్ కార్యదర్శి మెరువు కర్ణాకర్ కోశాధికారి కాసర్ల రవికుమార్ పదవీకాలం పూర్తి కాగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. తోరూర్ మండల నూతన అధ్యక్షులుగా మేరుగు కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కాసర్ల రవికుమార్, కోశాధికారిగా పస్తం సాయికిరణ్ గౌరవ అధ్యక్షులుగా మాచర్ల వెంకన్న ముఖ్య సలహాదారులు ఎల్లారెడ్డి వెంకటాద్రి సంతోష్ మండల ఉపాధ్యక్షులు వినయ్ పవన్ సహాయ కార్యదర్శులు శంకర్ సిద్ధూ రామరాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ....చరిత్ర మొదలు నేటి వరకూ ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫొటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కన్పిస్తున్నాయని తెలిపారు. ఒక ఛాయాచిత్రం వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఛాయాచిత్రమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మోజు వెంకన్న చారి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రమాకాంత్ సభ్యులు కార్యవర్గ సభ్యుడు సురేష్ సినియర్ ఫోటోగ్రాఫర్స్ యాకన్న హరి మోహన్ చారి దశరథ వహీద్ శ్రీనివాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దవంగర, ఆగస్టు 18, (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నాయకురాలు ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి రాక పాలకుర్తి ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, సేవే తన మార్గంగా ఝాన్సీ రెడ్డి ప్రజల ముందుకు వస్తున్నారని వివరించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిషెట్టి సైదులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారామ్ నాయక్, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గు నాయక్, పట్టణ యూత్ అధ్యక్షులు అనపురం వినోద్, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య, నాయకులు తోటకూరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గద్దల స్వామి, జలాలుద్దీన్, జాటోత్ వెంకన్న, వేణు, మహేష్, చరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా సోమాచారి ఎన్నిక

**పెద్దవంగర, ఆగస్టు 18, (మనం న్యూస్):** మండలంలోని అవుతాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది, నూతన అధ్యక్షులు సోమాచారి మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ పార్టీలో నిరంతరం కష్టపడే వారికే పదవులు దక్కుతాయని, ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మధు, అంతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం

**కురవి, ఆగస్టు18,(మనం న్యూస్) :** కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళాన్ని కిసాన్ పరివార అధినేత భూపాల్ నాయక్ ఆలయ నిర్మాణ భాధ్యులకు అందచేశారు. ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందజేసిన భూపాల్ నాయక్ కు తట్టుపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## తొర్రూరు తహశీల్దార్‌గా బాల భద్ర వినోద్ కుమార్



**తొర్రూర్, ఆగస్టు (18 మనం న్యూస్):** మండల కేంద్రంలోని నూతనంగా మండల తాసిల్దార్ బాల భద్ర వినోద్ కుమార్ బాధ్యతలు చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు సమస్యలను పరిష్కరించే దిశలో పనిచేస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన కోరారు.



## విద్యార్థులకు భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత : ఎంపీపీ

**పెద్దవంగర, ఆగస్టు 18, (మనం న్యూస్):** పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యతని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, శుక్రవారం రోజున మండలంలోని కాన్వాయ్ గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా స్థానిక సర్పంచ్ మద్దెల కరుణ తో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం పనులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వప్న, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హరీష్ ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట లాభదాయకం..

### –జిల్లా వ్యవసాయ అధికారి చెత్రునాయక్

**దంతాలపల్లి, ఆగస్టు18(మనం న్యూస్) :** రైతు వేదికలో స్వయంకృషి మండల సమాఖ్య ,సర్వసభ్య సమావేశంలో, జిల్లా వ్యవసాయ అధికారి చెత్రు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను గురించి వివరించారు, ఆయిల్ ఫామ్ పంట వలన రైతులకు చేకూరే లాబాలను గురించి తెలియ జేశారు అందరూ ఆయిల్ ఫామ్ సాగు కు కృషి చెయ్యాలని సూచించారు, ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, ఉద్యానవన శాఖ అధికారి రాకేష్ పాల్గొన్నారు

## కురవి నూతన తహశీల్దార్ గా సునీల్ రెడ్డి



**కురవి, ఆగస్టు 18 (మనం న్యూస్):** కురవి నూతన తహసీల్దార్ గా ఉప్పాల సునీల్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నందు నాయబ్ తహసిల్దార్ గా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై మహబూబాబాద్ జిల్లా కు విచ్చేసి కురవి మండలం నందు తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేశారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**కురవి ఆగస్టు 18,(మనం న్యూస్)** : ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ మహాధర్నా పోస్టర్ ను కురవి తహసీల్దార్ సునిల్ రెడ్డి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. 21వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ , జిల్లా కోశాధికారి బొంగోని బాలరాజు, కురవి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లూనావత్ మాంజి, కందగట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప పోరాటయోధుడు సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ఆగస్టు 18(మనం న్యూస్) :** గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. అంత గొప్పది వీరుని విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా నాడు గంగారం గ్రామంలో ఏర్పాటు చేసి ప్రారంభించుకున్నామని తెలుపుతూ, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్ కల్పించారని, ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పారని గుర్తుచేశారు. గౌడ కులస్తుల కల్లుగీత వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాజధానిలో నీరా కేఫ్ లను ఏర్పాటు చేసి గౌరవించిందన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు మండపాటి శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, పలువురు గౌడ సంఘ నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....



## తెలంగాణలో మౌలికమైన

(మొదటి పేజీ తరువాయి)

పైసలు కూడా ఇవ్వలేదనీ అన్నారు . దళిత బందు బీఆర్ఎస్ బంధుగా మారిందని, ఎమ్మెల్యేలు దళిత బంధులో కమిషన్ తీసుకుంటున్నారని విమర్శించారు. గులాబీ నాయకులు మాఫియా మాదిరిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు . పోలీసు అధికారులను తమ కనుసన్నల్లో పని చేసే విధంగా చేసుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులు మీద ఖమ్మం జిల్లాలో దాడులు చేస్తున్నారని, అక్రమాలను ప్రశ్నించే వారిని వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మంత్రి సొంత పార్టీ నేతలనే వేధిస్తున్నాడని ఆయన అన్నారు ప్రజలను ఎక్కువ రోజులు మభ్య పెట్టలేరనీ , మిమ్మల్ని ప్రజలు కూకటి వెళ్ళతో సహా పెకిలించి వేస్తారని వెల్లడించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని దళితులను మోసం చేశారని విమర్శించారు తెలంగాణ ఏర్పాటు తర్వాత ఇంతవరకు రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు లక్ష రూపాయల రుణమాఫీతో అనేక ఆంక్షలు పెట్టి రైతులని మోసం చేశారని విమర్శించారు రాష్ట్రపతి ఎన్నికల్లో గిరిజన మహిళలకు మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు నుంచి కెసిఆర్ తన కుటిల రాజకీయాన్ని చాటుకున్నాడని విమర్శించారు తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజల వ్యతిరేకతతో ఫలితం చూస్తారనీ అన్నారు. రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోడీకి తెలంగాణలో అవకాశం ఇవ్వండి అని కిషన్ రెడ్డి కోరారు . విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకరెడ్డి , గరికపాటి రామ్మోహన్ రావు , బండారు శృతి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**దమ్మపేట, ఆగష్టు 18(మనం న్యూస్) :** పోరాట యోధుడు గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక దమ్మపేట గ్రామపంచాయతీలో గౌడ బజారులోని గౌడ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసినటువంటి పోరాటాలు గౌడ కులస్తులు సమాజంలో చేసేటటువంటి సేవలు ఎనలే నివన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు పానుగంటి చిట్టిబాబు గీత కార్మిక సంఘం అధ్యక్షులు బంధం చెన్నారావు పానుగంటి సత్యం యార్లగడ్డ భాస్కరరావు యార్లగడ్డ సూరి. బంధం శ్రీనివాసరావు యార్లగడ్డ శ్రీనివాసరావు మరియు గౌడ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోండి

### దళితుల రాజ్యాధికారం కోసం కలిసి రావాలి



**బూర్గంపహాడ్, ఆగస్టు 18 (మనం న్యూస్):** ఎస్సి వర్గీకరణ ప్రయత్నాలు మానుకోని దళితుల రాజ్యాధికారం కోసం కలిసి రావాలని మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ కోరారు. జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మందకృష్ణ పై చేసిన వ్యాఖ్యలను ఖండించడానికి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాలలపై విషం కక్కడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఎస్సీలకు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో 85% మాదిగలే అనుభవిస్తున్న సంగతి ఎందుకు మాట్లాడతలేరని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో నడిచి రాజ్యాధికారం కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయపూడి రామ్ కుమార్ , కాకర్ల పండు, అంతోటి సిసింద్రీ, మంద సన్నీ, దార సంజయ్,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 18(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను తిరుమల కుంటలో గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడకులస్తులు అందరూ కలసి ఒక్కటే మాట మీద ఉండాలని, ఎలాంటి అపద వచ్చిన అందరూ కలిసి ఆ సమస్యను పరిష్కరించుకోవలని నిర్ణయించుకున్నారు. తిరుమలకుంట గౌడసంఘం. పెద్ద గౌడ్ గా గోద మల్లయ్య . గారు.అలానే తిరుమలకుంట.గౌడ సంఘం అధ్యక్షుడు గా . పరికిల రాంబాబు బాధ్యతలు నిర్వర్తించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో తిరుమలకుంట కు చెందినటువటి గౌడ కులస్తులు జుజ్జూరి వెంకన్న బాబు గౌడ్, బొర్రా వెంకటేశ్వరరావు గౌడ్, పానుగంటి శ్రీను గౌడ్, పి.రమేష్ గౌడ్, గడ్డ సతీష్ కుమార్ గౌడ్, కోనా రోశయ్య గౌడ్, జుజ్జూరి సత్యనారాయణ గౌడ్, తదితర గౌడ సభ్యులు.పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు.

## తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 18 (మనం న్యూస్ ):** తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానం ద్వారా 2023-2024 సంవత్సరములు గాను అడ్మిషన్ లని ప్రారంభించారు. దీనిలో ప్రజలలో అవగాహన కోసం కరపత్రాలను అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 14 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులేనని, బడి మధ్యలో మానివేసిన వారికి, పదవ తరగతి ఫెయిల్ అయి 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణావకాశం ఉందని తెలిపారు. 15 సంవత్సరాలు నిండి 10వా తరగతి పూర్తి చేసిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువు కొనే అవకాశం ఉందన్నారు. మహిళలకు, ఎస్సీ, బీసీ,ఎస్టీ, మైనారిటీలకు, దివ్యాంగులకు, మాజీ సైనికుల పిల్లలకు ఫీజు రాయితీ అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అశ్వారావుపేట ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ టీ.వెంకట్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి 50 కుటుంబాలు చేరిక

### పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ హరిప్రియ



**ఇల్లందు, ఆగష్టు 18 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శుక్రవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ లోని 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత ఆధ్వర్యంలో 50 కుటుంబాలు 100 మంది యువత బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ జెండా కప్పి పార్టీలోకి స్వాగతించారు...అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... అభివృద్ధి ప్రజా సంక్షేమమే తారక మంత్రంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరి సీఎం కేసీఆర్ అడుగు జాడల్లోనే తమ ప్రయాణం అంటూ, ముందుకు కదిలిన యువతను ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభినందించారు. ఇల్లందు మున్సిపాలిటీ 16వ వార్డు నుండి 50 కుటుంబాల వారు 100 మంది యువత బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం సంతోషకర విషయం అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి కూడా ప్రతి గడపకు చేరుతున్నాయని అందులో భాగంగానే ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం కూడా బిఆర్ఎస్ బాటలోనే ప్రయాణించాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆకాంక్షించారు.. టిఆర్ఎస్ పార్టీ కుటుంబంలోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో రాసపల్లి శోభరాణి,కాంగ్రెస్ నాయకులు గడ్డి శీను, నామవరపు సంతోష్, నామవరపు రాజేష్, కళ్యాణ్ పాసి, పింగిలి కమల్,ఎలకపల్లి,గణేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, 24 వార్డ్ కౌన్సిలర్ వాంగుడోత్ తార,ఇల్లందు పట్టణ నాయకులు గిన్నారపు రవి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు పివి కృష్ణారావు, అబ్దుల్ నబీ, ఇల్లందు మండల ఇంచార్జ్ యల్లమద్ది రవి, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ గిన్నారపు రాజేష్, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి సాతాల హరికృష్ణ,ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల పోశం, చాంద్ పాషా , శనిగరపు శ్రీరామ్, ఇంద్ర నగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్ మహిళలు యూత్ పాల్గొన్నారు.

## రొంపేడ్ ఆరోగ్య కేంద్రం లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### పివైఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్




**ఇల్లందు, ఆగస్టు 18 (మనం న్యూస్):** మండలం లోని రొంపేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమస్యలని పరిష్కరించాలని పివైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోతిలాల్ డిమాండ్ చేశారు. రొంపేడ్ పీహెచ్ సి సందర్శించి, రోగులని పరామర్శించి పలు సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక కేంద్రం లో అనేక సమస్యలు ఉన్నాయని, డాక్టర్ , ఏఎన్ఎం నర్సింగ్, పోస్ట్ లు అనేకం ఖాళీగానే ఉన్నాయని, పి హెచ్ సి లలో అన్ని రక్త పరీక్షలు చేయడం లేదని, వర్షాకాలం ప్రారంభం అయి 2నెలలు గడుస్తున్నా కూడా ప్రభుత్వం దగ్గర ముందస్తు ప్రణాళికలు ఏమి లేవని,గ్రామ లో ఈగలు, దోమలు, పందులు వలన విష జ్వరాలు, డెంగీ.వ్యాధులుప్రభాలుతున్నాయని, అన్నారు. వెంటనే ప్రభుత్వం యుద్ధ ప్రతిపధికాన రోగ నివారణ చేపట్టాలని, ఏజెన్సీ ప్రాంతం లో దోమ తెరలు పంపిణి చేపట్టాలని, పి హెచ్ సి లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ,ప్రతి పీహెచ్ సి కి ఒక అంబులెన్సు సౌకర్యాలు కల్పించలని, డాక్టర్స్ లకి అక్కడే క్వార్టర్స్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.

## గడపగడపకు కాంగ్రెస్ అభివృద్ధి ఫలాలు

### జెడ్పీచైర్మెన్ కోరం కనకయ్య





**ఇల్లందు, ఆగస్టు 18 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇల్లందు పలు వార్డులలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు,పొంగులేటి-కోరం అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరిస్తు కరపత్రాలు పంచిపెడుతున్నారు. బిఆర్ఎస్/ టీఆరెస్ పాలనలో ప్రజలు పడుతున్న బాధలు తొలగి ప్రజారంజక పాలనకొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించే లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది మా అభిమాన నేత,ఇల్లందు కాంగ్రెస్ ముద్దులకొడుకు తిరిగి తన సొంతగూటికి చేరుకోవడం , ఇంత పెద్దయెత్తున కార్యక్రమాలు చేయడం శుభసూచకం.. పార్టీకి మంచిజరుగుతుంది అని జనం ఆనందం వెలిబుచ్చుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణకమిటి.దానియేలు,జాఫర్,ఐజక్ ,మండల కమిటీ సైదులు,హరికృష్ణలతో పాటు కాంగ్రెస్పార్టీ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, కాంగ్రెస్ నాయకులు మండల రాము,పూనెం సురెందర్,పాయం లలిత,మడుగు సాంభమూర్తి,ఆముదాల ప్రసాద్, బోళ్ళసూర్యం,మండల రాము,పత్తి రంజిత్, చిల్లాశీను,కాకటి భార్గవ్,ప్రసన్న యాదవ్,అఫ్రీద్ మహమ్మద్, శేఖర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సీఎం కేసీఆర్ ప్రధాని కావటం ఖాయం

## – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 18 (మనంప్రతినిధి) :** త్వరలో సీఎం కేసీఆర్ ప్రధాని కావటం ఖాయమని కొత్తగూడెం ఎమ్మెల్యే వన వెంకటేశ్వరరావు జ్యూస్ అని చెప్పారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి మండలాలకు సంబంధించి, కోటి రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను వందమందికి పంపిణీ చేశారు. మాటలు చెప్పే ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని, వచ్చే ఎన్నికలలో తిరిగి బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ప్రతిపక్షాలు ఓడిపోవడం ఖాయమని అన్నారు. కెసిఆర్ విజన్ తోనే తెలంగాణ అభివృద్ధిలో దూసుకొని పోతుందని , మూడువేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వనమా తెలిపారు.

**రైల్వే బాధితులకు త్వరలో ఇండ్ల స్థలాలు పంపిణీ....**

గతంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మిస్తామని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు హామీనిచ్చారు. సింగరేణి హెడ్డాఫీస్ పరిసరాల్లో స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని వనమా హామీ ఇచ్చారు. వనమా మాట ఇస్తే ఎప్పుడూ తప్పలేదని, పేదలకు అండగా ఉండడమే వనమా నైజమని , తాను తన హయాంలో లక్ష మందికి ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా పక్కా ఇళ్ళు నిర్మించి ఇచ్చానని, అభివృద్ధిలో మనకు సాటి లేదని, కెసిఆర్ ప్రభుత్వంలో ఏ వర్గానికి అన్యాయం జరగదని, ప్రాంతంలో మాయాబజార్, ఎస్ఆర్ టి, వనమా నగర్, ప్రాంతంలోని వారికి, ఇండ్ల స్థలాలను ఏర్పాటు చేస్తూ, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ యొక్క కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, తులసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపు, కౌన్సిలర్లు, ఎంపీటీసీల జిల్లా సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ, సర్పంచ్ సంగం జిల్లా అధ్యక్షులు బలరాం నాయక్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు..

**కరకగూడెం, ఆగస్టు 18 (మనం న్యూస్):** కరకగూడెం పోలీస్ స్టేషన్ నందు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఏఎస్ఐ పాపయ్య తెలిపిన వివరాల ప్రకారం. సమత్ బట్టుపల్లి గ్రామానికి చెందిన కొమరం లక్ష్మీకాంత ఫిర్యాదు మేరకు తన భర్త ఇంద్రయ్యను అదే గ్రామానికి చెందిన శ్రీను అతని భార్య అరుణ ఇద్దరు కలిసి కులం పేరుతో దుర్భాషలాడుతూ అకారణంగా కర్రలతో ముఖం వీపుపై రక్తం కారేల గాయపరిచారని ఫిర్యాదు చేయడంతో మాదాసు శ్రీను అతని భార్య అరుణ ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పి రాఘవేంద్రరావు దర్యాప్తు చేస్తారని ఆయన తెలిపారు.

# మన్యంలో మెరిసిన ఆణిముత్యం‘

## – బీహార్లోని ఐఐటీ పాట్నాలో సీటు పొందిన మన్యం ముద్దు బిడ్డ కోర్సా లక్ష్మి

## – ప్రశంసించి ఫోన్ మాట్లాడిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

## – హరియాణా రాజ్ భావనకు వచ్చి ఆతిధ్యం స్వీకరించాలని పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 18 (మనం ప్రతినిధి) :** విశేషమైన విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించి బీహార్లోని ఐఐటీ పాట్నాలో సీటు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కాటాయగూడ గ్రామానికీ చెందిన ‘కోర్సా లక్ష్మి‘ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ, శబ్బాష్ లక్ష్మి అని అభినందించి, లక్ష్మిని హరియాణా రాజ్ భావనకు వచ్చి ఆతిధ్యం స్వీకరించాలని కోరుతూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని దత్తాత్రేయ భరోసా కల్పించారు.కోయ గిరిజన దంపతులైన కన్నయ్య, శాంతమ్మ దంపతులకు జన్మించిన కొర్స లక్ష్మి బీద కుటుంబంలో జన్మించినప్పటికీ నిరక్షరాస్యతను ఎదిరించి, ప్రతిష్టాత్మకమైన ఐఐటీ పాట్నాలో సీటు సాధించడంపై దత్తాత్రేయ సంతోషం వ్యక్తం చేశారు. లక్ష్మి తండ్రి సమీప గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఐస్ క్రీంలు విక్రయించి, కుటుంబాన్ని పోషిస్తున్నారాని, ఆమె తల్లి ఇంటిని చూసుకుంటుందని, వారికి విద్య లేకపోయినా, కోర్సా లక్ష్మిని తల్లిదండ్రులు ఆమెకు జీవితంలో రాణించడానికి అన్ని అవకాశాలను అందించాలన్న తాపత్రయాన్ని, నిరాశపర్చకుండా భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యా సంస్థలో సీటు సంపాదించిన లక్ష్మి తల్లిదండ్రుల కలలను నిజం చేయడం అభినందనీయమని దత్తాత్రేయ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక గురుకులంలో 7వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించిన లక్ష్మికి తన చదువు పట్ల ఉన్న నిబద్ధత ఫలితంగా ఆమె ఎస్సెస్సీ పరీక్షలలో 10/10 జిపిఎ ని సాధించడం గర్వకారణమని, 2021-23 విద్యా సంవత్సరంలో, లక్ష్మి తన ఇంటర్మీడియట్ (ఎంపిసి) పరీక్షలలో 1000కి 992 ర్యాంకు సాధించడం, భద్రాచలం ట్రైబల్ గురుకుల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ)లో నైపుణ్యం కలిగిన బోధకుల మార్గదర్శకత్వంలో ఆమె జెఈఈ మెయిన్స్ మరియు అడ్వానస్డ్ కోసం అహర్నిశలు కష్టపడి చదివి ఇటీవల జరిగిన జెఈఈ అడ్వానస్డ్ పరీక్షలో 1371వ ర్యాంక్ సాధించి, ఐఐటీ పాట్నాలో బిటెక్ (ఈఈఈ) ప్రోగ్రామ్లో సీటు సంపాదించడంపై తెలుగు బిడ్డగా మనందిరికీ గర్వకారణమని బండారు దత్తాత్రేయ కొనియాడారు. లక్ష్మి సాధించిన విజయాలు ప్రతిచోటా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, సవాళ్లతో కూడిన కుటుంబ నేపథ్యంలో కూడా శ్రేష్ఠతను సాధించడానికి అవధులు లేవని రూపిస్తుందని, తన ప్రతిభతో లక్ష్మి అందరి మనసులు గెల్చుకుందని, ఐఐటీ పరీక్షల్లో ఆమె అసాధారణ ప్రతిభ కనబర్చినందుకు భవిష్యత్తులో లక్ష్మి తన ప్రతిభతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్టు హరియాణా గవర్నర్ దత్తాత్రేయ తెలిపారు.

# నిధులు మంజూరైనా..ప్రారంభం కాని పనులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 18( మనం న్యూస్) :** ఇటీవల కాలంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు బూర్గంపహాడ్ పంచాయతీ అభివృద్ధి పనుల కోసం సుమారు 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. పంచాయతీ పరిధిలోని సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఉన్నారు. నిధులు విడుదలై రెండు నెలలు అవుతున్న కూడా అభివృద్ధి పనులు ఎక్కడ ప్రారంభించలేదు. రోడ్లు నడవడానికి కూడా ఆస్కారం లేని పరిస్థితుల్లో నిధులు ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పనులు చేపట్టకపోతే త్వరలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే నిధులు వెనక్కి పోయే అవకాశం ఉంది. స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులు స్పందించి అభివృద్ధి పనులు ప్రారంభించగలరని ప్రముఖ అడ్వకేట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బజన సతీష్ డిమాండ్ చేస్తున్నారు.

# ఇష్టానుసారంగా బహుళంతస్తుల నిర్మాణం

**బూర్గంపహాడ్ ఆగస్టు 18 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో అనేక బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. బడా భవనాల యజమానులకు అధికారులు నోటీసులు ఇచ్చినా వాటిని లెక్క చేయకుండా మా భవనం మా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బహిరంగంగా బడా అంతస్తుల నిర్మాణాలు వీరికి పర్మిషన్లు ఉన్నట్టా లేనట్టా ?ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ భవనాల యజమానుల తీరుపై మరి అధికారులు చర్యలు చేపడతారా లేక చూసి చూడనట్లుగా వదిలేస్తారో వేచి చూడాలి. ఏజెన్సీ చట్టాలు మాకు చుట్టాలు అన్న రీతిలో అంతస్తుల పై అంతస్తుల కట్టడాలుఅలాగే ఇటువంటి నిర్మాణాలకు ఏజెన్సీ చట్టాలు వర్తించవా ఏజెన్సీలలో ఎవరికి నచ్చిన విధంగా వారు నిర్మాణాలు నిర్మించుకోవచ్చా లేక వీటికి ఏమైనా ప్రత్యేక అనుమతులు వర్తిస్తాయో మరి అధికారులే వెల్లడించాల్సి ఉంటుంది. ఇప్పటికే దాదాపుగా అన్ని నిర్మాణాలు పూర్తి కావస్తున్న అధికారుల వైపు నుంచి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఏజెన్సీ చట్టాల ప్రకారం తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఐటిఐలో 3వ విడత ప్రవేశాలకు దరఖాస్తులు

**మణుగూరు, ఆగస్టు 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీలలో 3వ విడత ప్రవేశాల కోసం ఈనెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్,ఫిట్టర్ , డ్రాఫ్ట్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోప )ల లో ఖాళీ గా ఉన్న సీట్లు భర్తీ కోసం అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 30 లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటిఐ లో దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇటీవల సప్లమెంటరీలో పదవ తరగతి పాస్ అయిన వారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9440206990కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

# నిరుపేద విద్యార్థులకు బస్సు పాసులు



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 18 (మనం న్యూస్):** మండల పరిధిలో గల అబ్బుగూడెం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు 20 మంది చంద్రుగొండ జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేద విద్యార్థులకు అబ్బుగూడెం గ్రామానికి చెందిన మరకల లక్ష్మారెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బస్సు పాసులు ఇప్పించారు. ఇందుకు గాను గ్రామస్తులు మరకాల లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్రం ప్రమీల , ఆర్టీసీ సిబ్బంది జి.వెంకటేశ్వర్లు, సామేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బురదమయంగా సిసి రోడ్డు



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 18(మనం న్యూస్ ):** అశ్వారావుపేట లో ఒకపక్క శిరిడి సాయి నగర్, మరో పక్క కాలింగ్ బజార్ నడుమున రోడ్డు . ఈ రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా తయారయింది. కాలినడకన వెళ్లాలన్నా కూడా కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏ అధికారి పట్టించుకోవడం లేదు. ఈ కాలనీకి ఈ ఒక్క సమస్య కాదు. పదుల సంఖ్యలో సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు ప్రభుత్వమే తీర్చాలని కాలనీ ప్రజలు అంటున్నారు. ఈ కాలనీలో చిన్నపాటి వర్షానికి వర్షపునీలు రోడ్డుపై నుంచి వెళ్తాయని తెలిపారు. డ్రైనేజీలు గాని రోడ్డు గానీ పంచాయితీ నీటి పంపులు గాని అలాంటి ఏమి ఇక్కడ ఉండవని ప్రజలు తెలిపారు.

# రెచ్చిపోతున్న డీజిల్ పెట్రోల్ దొంగలు

## ఆగిన లారీ నుండి 250 లీటర్ల డీజిల్ చోరీ
## లబోదిబోమ్మంటున్న హర్యానా లారీ డ్రైవర్



**కల్లూరు, ఆగస్టు18(మనం న్యూస్):** స్థానిక జాతీయ ప్రధాన రహదారిపై మినీ స్టేడియం సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి లారీ ఆపి విశ్రాంతి తీసుకుంటున్న డ్రైవర్ ను గమనించిన చీకటి దొంగలు డీజిల్ ట్యాంక్ ను చాకచక్యంగా తెరిచి అందులో ఉన్న సుమారు 250 లీటర్ల డీజిల్ ను దొంగలించుకొని వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. ఉదయాన్నే లేవగానే హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ జమీల్ హేమంత్ డీజిల్ మాయం కావడంతో లబోదిబోమంటూ శుక్రవారం సాయంత్రం వరకు దిక్కుతోచని స్థితిలో అదే స్థానంలో వేచి ఉన్నాడు. జరిగిన ఈ సంఘటన పై డ్రైవర్ ను వివరణ కోరగా తాను చంద్రపూర్ నుంచి సిమెంట్ లోడు దిగుమతి చేసేందుకు సత్తుపల్లి వచ్చి సత్తుపల్లిలో సగం లోడ్ దిగుమతి చేసుకొని మిగతాది కల్లూరులో దిగుమతి చేయాల్సి ఉండగా తెల్లవారే వరకు ఆగుదామని ఇక్కడ వేచి ఉన్నట్లు తెలిపాడు. రాత్రి ఒంటిగంట వరకు నేను మెలకువతోనే ఉన్నానని ఆ తరువాతే డీజిల్ దొంగిలించుకొని వెళ్లారని పేర్కొన్నాడు. తాను ఎన్నో సంవత్సరాల నుండి లారీ డ్రైవర్ గా వృత్తి కొనసాగిస్తున్నానని ఈ విధమైన దోపిడీ ఎక్కడ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. చోరీకి గురైన డీజిల్ విలువ సుమారు రూ. 24 వేలు ఉంటుందని చెప్పాడు. జరిగిన ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని పలువురు తెలుపగా ఫిర్యాదు చేస్తారని అన్నాడు. కల్లూరు లో ఇటీవల వాహనాల నుండి పెట్రోలు డీజిల్ దొంగతనాలు విపరీతంగా పెరిగాయని, దొంగలు తమ ట్రెండు మార్చి లారీలను కూడా వదలకుండా చాకచక్యంగా డీజిల్ మాయం చేయడం పట్ల వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిఘానేత్రం, పెట్రోలింగ్ వ్యవస్థ నిద్రపోవడంతో దొంగలు పెట్రేగి పోతున్నారంటూ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం
### గౌడ సంఘం మండల అధ్యక్షుడు గునగంటి శ్యామ్ కుమార్ గౌడ్..



**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 18( మనం న్యూస్ ) :** మండల కేంద్రం ప్రధాన సెంటర్లో గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షుడు గునగంటి శ్యామ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి నిశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ... ప్రభుత్వం గీత కార్మికులకు పది లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, గౌడ్ కులస్తులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వం రెండు ఎకరాలలో తాటి, ఈత మొక్కలు నాటాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, వైస్ సర్పంచ్ పర్సా వెంకటేశ్వర్ గౌడ్, సంఘం నాయకులు పూర్ణ గౌడ్, గోదా శ్రీను, సింగు శ్రీను, తల్లాడ వెంకటేశ్వర్లు, గోదా నరసింహరావు, పానుగంటి శివ, పర్స ఏసు, వడ్డె బోయిన చెన్నారావు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల కు
## తాళ్లూరి జయశంకర్ 2 లక్షలు విరాళం



**బూర్గంపహాడ్, ఆగస్టు 18 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాల తాలూరి ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తాన (అమెరికా) అధ్యక్షులు తాళ్లూరు జయశంకర్ తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 లక్షల విరాలు ఇవ్వడం అందించారు. బాలికలు చదువుకునే హాస్టల్ స్కూల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని గురుకుల పాఠశాలలో చదివే ప్రతి బాలికకు ఎంత ఉన్నత స్థాయికి ఎదగాలని చదివిన పాఠశాల విద్యార్థులు చెప్పిన విద్య ఊరికి తల్లిదండ్రులకు మంచి పేర్లు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఈ స్థాయి నుంచే కంప్యూటర్ విద్య ను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలకు దారితీస్తుంది విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా 2 లక్షల రూపాయలు చెక్కు జయశంకర్ బృందం స్థానికులు గురుకుల పాఠశాల అంతా తిరిగి అక్కడ ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని గురుకుల పాఠశాల కు రెండు లక్షల రూపాయల చెక్కు ను గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి కి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జయశంకర్ లాంటి దాతలు అందరూ ముందుకు వచ్చి తాము ఉన్న మండలంలో తమ వంతు సాయం చేస్తే విద్యార్థులు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా విద్యార్థులు మంచి చదువులు చదువుకుంటారని చాలా మంచి మనసుతో రెండు లక్షల రూపాయలు గురుకుల పాఠశాలకు సహాయం చేసిన తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ తాళ్లూరు జయశంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాళ్లూరు జయశంకర్ పిఎసిఎస్ డైరెక్టర్ బిక్కసాని శ్రీనివాసరావు ఇరవైండి మాజీ ఎంపిటిసి వల్లూరుపల్లి వంశీకృష్ణ మండల యువజన అధ్యక్షులు గోనెల నాని చాలా లక్ష్మీనారాయణ శ్యామ్ పుష్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## రామసహాయం మాధవి రెడ్డికి అపూర్వ స్వాగతం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 18 (మనం న్యూస్):** కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలను తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి కి హైదర్ సాయిపేట గ్రామ ప్రజలు గురువారం సాయంత్రం అపూర్వ స్వాగతం పలికారు. మొదట గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర యువత ఆత్మ బలిదానాలను చూసి చెల్లించి పోయిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ కుటుంబ పాలన చేస్తున్నాడని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాజీ ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి కార్యకర్త సైనికులు లాగా చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు టజు ఖాదర్, యువజన కాంగ్రెస్ నాయకుడు చిరంజీవి, శంకర్ నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, ఖాదర్, కళ మీ నిజాం, సురిగి రాములు, తాళ్లపల్లి కృష్ణయ్య,రేకా ముత్తయ్య, వాంకుడోత్ హుస్సేన్ ఇతర మండల నాయకులు వందలాది మంది గ్రామప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## 8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**భద్రాచలం, ఆగస్టు 18 (మనం న్యూస్) :** భద్రాచలం ఏఎస్పీ పరతోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం సాయంత్రం భద్రాచలం పట్టణంలోని అప్సర లాడ్జిలో పేకాట ఆడుతున్నరన్న పక్కా సమాచారంతో భద్రాచలం పోలీసులు అప్సర లాడ్జ్ పై రైడ్ చేసి 8 మందిని పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.లు 1,55,350/- నగదు తో పాటుగా 8 సెల్ ఫోన్లు ఒక మోటార్ సైకిల్ ను సీజ్ చేయడం జరిగింది. పేకాట ఆడుతున్న వారి వివరాలు తెలుసుకొనుగా భద్రాచలం పట్టణానికి చెందిన గంటా రామారావు,. పాతూరి ప్రసాద్,వెలగ రమేష్,చెండా చంద్రశేఖర్ రెడ్డి, బొల్లు సత్యనారాయణ,, గూడపాటి శ్రీనివాసరావు, అనుముల సీతారామిరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు గా తెలిసింది, వీరితోపాటుగా లాడ్జి నిర్వాహకుడికై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి రైడ్ లో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్సు పివియన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్
## విగ్రహానికి మాధవిరెడ్డి నివాళి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 18 (మనం న్యూస్):** దొరల ఆరాచకాలను మొఘ లాయిల దౌర్జ్య న్యాలను ఎదిరించి తెలంగాణా లో బడుగు బలహీన వర్గాల వారి రాజ్యాధికారం కోసం పోరాడిన శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం పిండి ప్రోలు గ్రామం లో ఘనం గా జరుపుకున్నారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మాధవీ రెడ్డి పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామకూరి శ్రీనివాసరావు, సురిగి రాములు, ప్రిండిప్రోలు గౌడ సంఘం అధ్యక్షులు చావగాని ఉపేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి కర్లపూడి భద్రఖాలి,చామకూరి వీరభద్రం, రావూరి యాకయ్య, చామకూరి ఉపేందర్, మడి కంటి వెంకన్న, శౌంఠి నాగార్జన, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాకు
## అంతరాయం

**ఏన్కూరు, ఆగస్టు 18(మనం న్యూస్):** విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం ఏర్పడనుంది. ఏన్కూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఉమాకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ శనివారం కావడంతో సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆరు క్వింటాళ్ల
## బియ్యం స్వాధీనం



**బూర్గంపహాడ్, ఆగష్టు 18 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నెమలిపురి ప్రభాకర్ అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా దాచిన ఆరు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్ కుమార్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంత రం సివిల్ సప్లై డిటికి సమాచారం అందచేశారు. ఈ దాడుల్లో యేసుబు దుర్గరావు సిబ్బంది పాల్గొన్నారు

## ఫ్రైడే డ్రైడే

**మధిర,ఆగస్ట్18(మనం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం ఎర్రగుంట లక్ష్మీ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో కొబ్బరి బోండాలు, వాడేసిన టైర్లు తీసివేయాలన్నారు. అదేవిధంగా మురికి నీరు నిలవ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి జోషియా ,అంగన్వాడి టీచర్ విజయ కుమారి, ప్రశాంతి ,ఆశా వర్కర్ జ్యోతి, ఆర్పి రత్నకుమారి పాల్గొన్నారు.

## పాఠశాలకు నోటు పుస్తకాల వితరణ



ఏన్కూరు, ఆగస్టు 18(మనం న్యూస్): మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు శ్రీసాయి నరసింహ వేబ్రిడ్జి నిర్వాహకులు మాదినేని బాబురావు, మాదినేని అశోక్ కుమార్ 200 నోట్ పుస్తకాలను సర్పంచ్ చిర్రా రుక్మిణి, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు నోటు పుస్తకాలను అందించినందుకు సర్పంచ్, ఉపసర్పంచ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించటం అభినందనీయమని సర్పంచ్ చిర్రా రుక్మిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు, ప్రవీణ్, రాజు, అమరనేని సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### – బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్



ఏన్కూరు, ఆగస్టు 18(మనం న్యూస్): నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటం, త్యాగం అసమానం అని, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు ఎంతో మంది యువకులకు ఆదర్శప్రాయుడైన భారత స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరైన సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం మాకు చాలా గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, మండల ఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ, మండల నాయకులు వజినేపల్లి దర్గయ్య, ఏర్పుల భిక్షం, గుగులోత్ బాలు, వాంకుడోత్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలి



తిరుమలాయపాలెం, ఆగస్టు 18 (మనం న్యూస్) : తిరుమలాయపాలెం మండలం లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ మాట్లాడుతూ ఇప్పుడున్నటువంటి మన బహుజన సమాజం కూడా అదే బాటలో పయనించాలని బహుజన రాజ్యం స్థాపన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు హాలవత్ బిక్కు నాయక్ నల్లగట్టు శంకర్ దుంపల సాయి చరణ్ తురక రాములు గొడుగు వెంకన్న అంగిరేకుల వీరబాబు పంది గురవయ్య బానోత్ శీను కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

### ఏపీఎం వెంకటరామారావు



కల్లూరు ఆగస్టు 18( మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైకల్య శాతాన్ని బట్టి పింఛన్ మంజూరులకు ఇతరాత్ర సంక్షేమ పథకాలకు సదరం క్యాంప్ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. కావునఅర్హత కలిగి అవకాశం కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగులకు ఆగస్టు 22న సదరం క్యాంపు నిర్వహించి సర్టిఫికెట్లు మంజూరు చేస్తారని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు ఏపీఎం వెంకటరామారావు తెలిపారు. సదరం క్యాంపుకు వెళ్లేముందు మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. శనివారం 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ సైట్ ఓపెన్ అవుతుందని సకాలంలో మీ సేవ కేంద్రాలకు వెళ్లి స్లాట్ బుక్ చేసుకోగలరని కోరారు. స్లాట్ బుక్ చేసుకునేందుకు వెళ్లే దరఖాస్తుదారులు ఆధార్ కార్డు ఫోటో తీసుకొని వెళ్లాలని సూచించారు. పరిమితమైన స్లాట్ బుకింగ్ మాత్రమే ఉంటాయని దరఖాస్తు దారులు ముందస్తుగానే మీసేవ కేంద్రాలకు వెళ్లాలని కోరారు.

## బోధవ్యాధిని నివారిద్దాం



మధిర,ఆగస్ట్18(మనం న్యూస్):మధిర మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభాధ్యక్షులు మండల పరిషత్ అధ్యక్షురాలు మొండెం లలితకి , ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్,డాక్టర్ పృథ్వి ఆధ్వర్యంలో బోధ వ్యాధి నివారణ మాత్రలను దగ్గరుండి మింగించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మన మండల పరిధిలో ప్రజలందరికి బోధ వ్యాధి నివారణ మందులు ముందు జాగ్రత్తగా ప్రజలందరూ వైద్య సిబ్బందిని సంప్రదించి వేసుకోవాలనిఆరోగ్య అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కుష్టు వ్యాధి సర్వే గురించి తెలియపరుస్తూ, నేషనల్ డి వార్మింగ్ డే, ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు, మాస్ డ్రగ్ కన్జప్షన్,జ్వరాల సర్వే,లెప్రసీ సర్వే, డ్రై డే ఫ్రైడే మరియు 30 సంవత్సరాలు దాటిన వారందరికీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో బిపి షుగర్ పరీక్షలు, ఇతర రక్త పరీక్షలన్నీ ఉచితంగా మాటూరుపేట మధిర, దెందుకూరు, హాస్పిటల్స్ నందు ఉచితంగా చేస్తున్నామని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్,సీడీపీఓ శారద, ఎంఈఓ ప్రభాకర్ రావు,ఎంపీటీసీలు, సర్పంచ్ లు, హెల్త్ సూపర్వైజర్స్ శరత్ బాబు, భాస్కరరావు, లంక కొండయ్య, మహిళా ఆరోగ్య కార్యకర్త విజయ్ కుమారి, ఆశా కార్యకర్త ప్రశాంతి పాల్గొన్నారు.



## డివైఎఫ్ఐ జిల్లా, రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

తిరుమలాయపాలెం, ఆగస్టు 18 (మనం న్యూస్) : డివైఎఫ్ఐ జిల్లా ,రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ కార్యకర్తలకు, యువతీ యువకులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మేడిద పల్లి గ్రామంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం డివైఎఫ్ఐ మండల నాయకులు మాచర్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆగస్టు 24 25 26 తారీకుల్లో హనుమకొండ జిల్లాలో హనుమకొండలో జరగబోతున్నాయని ఈ క్లాసులకు జిల్లా నుంచి 100 మంది హాజరవుతున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. జిల్లా క్లాసులు సెప్టెంబర్ నెలలో మొదటి వారంలో ఖమ్మంలో జరగబోతున్నాయని ఈ క్లాసులు జయప్రదం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, జిల్లా నాయకులు దిండు మంగపతి, శ్యామ్, నాగాటి సురేష్, పుల్లూరు నాగేశ్వరరావు, రాము, సైదులు ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బొలెరో వాహనం ఢీ

### తృటిలో తప్పిన పెను ప్రమాదం



తిరుమలాయపాలెం, ఆగష్టు 18 (మనం న్యూస్) : మండల పరిధిలోని పిండిప్రోలు శివాలయం సమీపంలో లారీ బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో బొలెరో వాహనంలో ఉన్న డ్రైవర్ క్లీనర్ కి ఇద్దరికి గాయాలు ఆయన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ నుండి చేపల లో డుతో ఖమ్మం వైపు వెళ్తున్న బొలెరో వాహనానికి ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి బొలెరో వాహనం ఢీకొనగా నుజ్జు నుజ్జు అయినది. బొలెరో వాహనంలో ఉన్న డ్రైవర్ వీరన్న క్లీనర్ లోకేష్ కు డ్రైవర్ గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. లారీ వేగానికి బొలెరో వాహనం నుజ్జునుజ్జు కాగా వాహనంలో ఉన్న డీజిల్ రోడ్డుపై ప్రవహంగా వెళ్ళటంతో ఆ సమయంలో మిస్ ఫైర్ అయితే పెను ప్రమాదం జరిగేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను పంపించారు.



## ఘనంగా కోన సాయి పవన్ జన్మదిన వేడుకలు

మధిర,ఆగస్ట్18(మనం న్యూస్):కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ చైర్మన్ కోన నరసింహారావు ధర్మపత్ని లక్ష్మి సావిత్రి, కుమార్తె కోనా లిఖిత, కుమారుడు కోన సాయి పవన్ జన్మదిన వేడుకలను మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక దివ్యాంగుల ప్రత్యేక పునరావాస కేంద్రం నందు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా సేవా సంఘం నిర్వాహకులు స్వర్ణలత మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అదేవిధంగా వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కోనా నరసింహారావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పల్లపోతుల ప్రసాద్ రావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఒక్కరు పెళ్లిరోజు పుట్టినరోజు తదితర కార్యక్రమాలలో మిగిలిన ఆహారాన్ని మదర్ తెరిసా సేవాసదనముకు అందజేయాలని అదేవిధంగా జన్మదిన వేడుకలు పెళ్లి వేడుకలను సేవాసమములో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజా చక్రం, వేముల నవీన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



మధిర,ఆగస్ట్ 18(మనం న్యూస్ ):తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకవర్తక సంఘం కళ్యాణ మండపం,మధిర లో ఘనంగా నిర్వహించారు.యార్లగడ్డ నరసింహారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గౌడ్స్ కి గౌడ బంధు ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సొసైటీ సభ్యత్వం ఇవ్వాలని మరియు గౌడ్స్ ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వంగూరు గోపి గౌడ్, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి లక్ష్మణ్ గౌడ్, ఖమ్మం జిల్లా నాయకులు యార్లగడ్డ రమేష్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు అనంతల నాగభూషణం గౌడ్, వేములకొండ బాలకృష్ణ గౌడ్, హుస్సేన్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.